# కొత్తకొండ వీరభద్ర రథోత్సవానికి రెండు వందల సంవత్సరాల చరిత్ర

- వైభవంగా వీరభద్ర రథోత్సవం
- తమ కుటుంబానికి కొత్తకొండ వీరభద్రుడు ఇలవేల్పు
- భారతరత్న మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు తనయుడు పివి ప్రభాకర్ రావు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి14:** మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర గ్రామంలో వీరభద్ర రథోత్సవం యాదవుల డోలు విన్యాసాలు,శివసత్తుల పూనకాలు,హరిజన దప్పులు,మహిళల కోలాటల మధ్య ఆద్యంతం వైభవంగా కొనసాగింది.కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బండ్లు తిరిగే రోజున వంగర గ్రామం నుండి పివి కుటుంబీకులు ఈ రథోత్సవాన్ని వంద సంవత్సరాల కాలంగా నిర్వహిస్తున్నారు.ఈ రథం కొత్తకొండ చేరుకుని దేవాలయ పరిక్రమణ అనంతరం స్వామివారికి ఇష్టమైన బియ్యం,మంచి గుమ్మడి కాయలను దేవాలయానకి కానుకలుగా అందచేస్తారు.పివి వంశస్థుల తరపున పివి ప్రభాకర్ రావు నెత్తిన గుమ్మడికాయ పెట్టుకొని సాంప్రదాయ రీతిలో రథానికి అందించారు.పివి మనోహర్ రావు ఇంటి వద్ద పివి మదన్ మోహన్ రావు,పివి మాధవరావు ఇంటి వద్ద ఆయన కుమారుడు శరత్ వీరభద్రునికి మొక్కులు చెల్లించారు.వంగర గ్రామంలో నిర్వహించిన రథోత్సవాన్ని పివి తనయుడు పివి ప్రభాకర్ రావు ప్రారంభించారు. అంతకుముందు ఆయనతోపాటు కుటుంబ సభ్యులు పివి శరత్ రావు,పివి మదన్ మోహన్ రావు లు గడిమైసమ్మకు, గ్రామదేవతలకు టెంకాయలు సమర్పించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పివి ప్రభాకర్ రావు మాట్లాడుతూ....ఈ రథోత్సవానికి అపూర్వ చరిత్ర ఉందని అన్నారు.తమ కుటుంబానికి కొత్తకొండ వీరభద్రుడు ఇలవేల్పని అన్నారు.తమ తండ్రిని దత్తత తీసుకున్న రంగారావు నాయనమ్మ సంతాన ప్రాప్తి కొరకు గ్రామస్థుల యోగక్షేమాల కొరకు కొత్తకొండ వీరభద్రునికి సంక్రాంతి వేల పూర్తిగా కలపతో తయారు చేసిన రథాన్ని తయారు చేసి కొత్తకొండకు చేరుకునే విధంగా స్వామివారిని మొక్కుకోవడ జరిగిందని తెలిపారు. నాటి నుండి నేటివరకు ఈ రథోత్సవం క్రమంతప్పకుండా కొనసాగిస్తున్నా మని అందుకే దీనికి వంద సంవత్సరాల చరిత్ర వుందని తెలిపారు. సాంప్రదాయం కొనసాగించే రీతిలో క్రమం తప్పకుండా తన సౌజన్యంతో విజయవంతం చేస్తున్నానని పేర్కొన్నారు.అంతకు ముందు సోదరుడు స్వర్గీయ పివి రాజేశ్వర్ రావు ఈ కార్యక్రమంలో ప్రముఖపాత్ర వహించిన సంగతిని ప్రభాకర్ రావు గుర్తుచేశారు.ఈ కార్యక్రమ సమన్వయకర్త పివి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ...వంగర గ్రామంలోని రథం గతంలో మూడంతస్తులుగా వుండేదని అన్నారు. విద్యుత్ తీగల కారణంగా ఒకే అంతస్తుకు కుదించామని తెలిపారు.దీనకి కావలసిన చక్రాలు కొల్ల మల్లారెడ్డి వంశీకులు,రథాన్ని లాగేందుకు కాడెద్దులను రైతులు సమకూర్చుతారని తెలిపారు.వంగరలో జరిగే ఈ వేడుకలో క్రమంతప్పకుండా పాల్గొంటున్నట్లు వివరించారు.గ్రామస్థుల సహకారంతో ఈ వేడుక విజయవంతంగా జరిగినట్లు తెలిపారు.అనంతరం పివి మనుమడు రాఘవేంద్ర కాశ్యప్ జూమ్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రథోత్సవం వేడుకలో భాగస్వామ్యం అయిన కార్యకర్తలను పివి ప్రభాకర్ రావు,పివి శరత్ బాబు, మదన్ మోహన్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి,శ్రీరమోజు మొండయ్య,ఒల్లాల రమేశ్,సతీష్ రెడ్డి,బుచ్చిరెడ్డి, మల్లా రెడ్డి,నల్లగోని లక్ష్మీనారాయణ,వడ్ల వెంకటేశ్వర్లు, శ్రీరామోజు సీను,లక్ష్మీకాంతరావు,మారెం సతీష్, ప్రభు,సుమన్,ఏ.గోపాల్ రెడ్డి ప్రభతులు పాల్గొన్నారు.